విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 11, జనవరి 2023

జీవో నెంబర్1ను రద్దు చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామిక హక్కులను కాలరాసే విధంగా

జారీ చేసిన జీవో 1ని రద్దు చేయాలని 12వ తేదీ గురువారం శ్రీనివాస కాంప్లెక్స్ లో ఉన్న ఎస్టీయు భవన్ నందు సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పిలుపునిచ్చారు. సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫకృద్దీన్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు, ఏఐటియుసి పట్టణ ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేసే కుట్రలో భాగంగా బ్రిటిష్ కాలం నాటి జీవోను తిరిగి తెచ్చి ర్యాలీలు, బహిరంగసభలు, సమావేశాలపై ఆంక్షలు విధిస్తూ ప్రజల ప్రజా సాంఘిక హక్కులను కాలరాసే విధంగా ప్రజల ప్రాణ రక్షణ పేరిట విడుదల చేసిన జీవోను రాష్ట్రంలో అందరూ ఐకమత్యంగా వ్యతిరేకించే అవసరం ఎంతైనా ఉందని, కావున రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి యువజన మహిళా కార్మిక ఉపాధ్యాయ న్యాయవాద జర్నలిస్టు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జరగబోయే సమావేశానికి హాజరై భవిష్యత్తు కార్యక్రమ భాగస్వాములు కావాల్సిందిగా పిలుపునిచ్చారు.

రైతుల ఫిర్యాదుపై స్పందించిన అధికారులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ఊర పందుల బెడతతో గ్రామాల సమీపంలో సాగు చేసిన పంటలను నష్టపోతున్నామని అయా రైతుల ఫిర్యాదు పై మండల అధికారులు స్పందించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం

నందు ఎంపీడీవో సుబ్బరాజు తాసిల్దార్ థోని ఆల్ఫ్రెడ్ పశువైద్యాధికారి పద్మావతి తదితర మండల అధికారులు ఆయా గ్రామాల రైతులు పందుల పెంపకం యజమానుదారులతో సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని కొలిమిగుండ్ల,రాఘవరాజు పల్లి,కనకాద్రి పల్లి, తుమ్మలపెంట, బెలుమ్ తదితర గ్రామాల రైతులు గ్రామాల సమీపంలో సాగుచేసిన పంటలను ఊర పందులు నాశనం చేస్తున్నాయని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. పందుల దాటికి సాగు చేసిన పంటలను కోల్పోయి తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. మండల అధికారుల కమిటీ ఆధ్వర్యంలో పందుల పెంపక యజమానులకు పంచాయతీ కార్యదర్శులు నోటీసులు అందించారు. 15 రోజుల్లోపు పెంపకం దారులు తమ పందులను ఆయా గ్రామాల నుండి తరలించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే బెలూన్ గ్రామానికి చెందిన పెంపక యజమానులు మాత్రం తాము పందుల పెంపకం వృత్తి పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని అంటూ అధికారులు ఇచ్చిన నోటీసులను తిరస్కరించారు. మండల అధికారులు మాత్రం గ్రామాలకు వెలుపల ప్రభుత్వ స్థలం ఇస్తామని అక్కడ పందుల పెంపకం చేపట్టుకోవచ్చని సూచించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు రాఘవరెడ్డి, వెంకటసుబ్బయ్య, రైతులు మనోహర్ రెడ్డి, రామకృష్ణ, వెంకటేష్ , శేఖర్, బాబు, రామసుబ్బయ్య, గోపాల్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మహిళలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసుకోండి

విశాలాంధ్ర - గడివేముల : స్వయం సహాయక సంఘ సభ్యులు బ్యాంకులలో కనీసం 10000 రూపాయలైనా డిపాజిట్ చేసుకోవాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ పిఎస్ నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు గడివేములలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు శాఖలో బ్యాంకు సిబ్బంది స్వయం సహాయక సంఘ గ్రూపు లీడర్లు, సభ్యులు, ఖాతాదారులు, ఐకెపి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మిగతా బ్యాంకులతో పోల్చితే ప్రత్యేక వడ్డీ అందజేస్తున్నారని స్వయం సహాయక సంఘాలు మండలంలో 673గ్రూపులు ఉన్నాయని

అందులో కనీసం 50% మంది గ్రూపు సభ్యులు పదివేల నుంచి ఫిక్స్ డిపాజిట్ చేసుకుంటే అత్యవసరాలకు ఉపయోగపడతాయని ఈ అవకాశాన్ని సజీవంగా చేసుకోవాలన్నారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో పై 6.8% సీనియర్ సిటిజనులకు 7.6% వడ్డీ సదుపాయం కల్పిస్తుందని అన్నారు. గడివేముల శాఖ ద్వారా 673 గ్రూపులకు 30 కోట్ల రుణాలు అందజేశామని నంద్యాల జిల్లాలో గడివేముల శాఖలో అత్యధిక గ్రూపులో ఉన్న శాఖ అని అన్నారు రీజినల్ పరిధిలో ఐదువేల కోట్ల రుణాలు చేశామని అందులో 2500 కోట్లు డిపాజిట్లుగా 2500 కోట్లు వివిధ రకాల రుణాల ద్వారా ప్రజలకు అందించామని అన్నారు. బ్యాంకు అన్ని రంగాల్లో ముందంజలో ఉందని రైతులకు క్రాప్ లోన్లు ట్రాక్టర్ లోన్లు డైలీ స్కీములు ప్రతి రైతు అవసరాలకు గ్రామీణ బ్యాంకు ముందుండి రుణాలు అందిస్తుందని అన్నారు. మిగతా బ్యాంకులతో పోలిస్తే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో రిటైల్ లోన్ హౌసింగ్ లోన్ లు తక్కువ వడ్డీకి అందజేస్తున్నామన్నారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు గడివేముల చీఫ్ మేనేజర్ వర్గిన్ జాన్, ఫీల్డ్ ఆఫీసర్ విష్ణు తేజ్ నాయుడు, బ్యాంకు సిబ్బంది స్వయం సహాయక సంఘం సభ్యులు, ఖాతాదారులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

నిధుల మళ్లింపుపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు

విశాలాంధ్ర - నంద్యాల : ఎస్సీ కార్పొరేషన్ నిధుల మళ్లింపుపై హైకోర్టు

వ్యాఖ్యలను సమర్థిస్తున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, నంద్యాల జిల్లా నాయకులు కె. ప్రభాకర్, చెన్నయ్యలు పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులు నవరత్నాలకు ఎలా మళ్లిస్తారన్న హైకోర్టు వ్యాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చెయ్యాలన్నారు. భూమి కొనుగోలు పథకాన్ని అమలు చెయ్యాలని, భూమిలేని పేదలకు భూములు కొనివ్వాలని హైకోర్టు ఆదేశాలివ్వాలని డిహెచ్పీఎస్ కోరుతుందన్నారు. దళిత హక్కుల పోరాట సమితి నంద్యాల జిల్లా ప్రథమ మహాసభ ఫిబ్రవరి 26న నంద్యాలలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు,సిపిఐనంద్యాల పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు కల్పిస్తున్నాం

విశాలాంధ్ర - పాములపాడు : మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు కల్పిస్తున్నామని ఏ పీ డి అన్వర్ బేగం తెలిపారు, మంగళవారం తుమ్మలూరు గ్రామంలో పంట కాలువల పూడికతీత ఉపాధి పనులు జరుగుతుండగా ఏ పీ డి అన్వర్ బేగం తనిఖీ చేసి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించి జాబ్ కార్డ్ ధరలకు పనులు కల్పించామని ఆమె తెలిపారు ప్రభుత్వ నిబంధన ప్రకారం అమలు చేయాలని ఉపాధి పనుల్లో ఎలాంటి అవకాతవలు జరగకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపిఎంలు చూడాలని కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె తెలిపారు ఈమె వెంట ఎం పి ఓ విమలమ్మ టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు.

హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం

నందు కొలిమిగుండ్ల గ్రామ హౌసింగ్ లబ్ధిదారులు, వాలంటీర్లకు మండలాధికారులు అవగాహన సదస్సును నిర్వహించారు. ఎంపీడీవో సుబ్బరాజు, తహశీల్దార్ థోని ఆల్ఫ్రెడ్, హౌసింగ్ ఏఈ మద్దిలేటి తదితర మండల అధికారులు కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కూడా) కింద మొదటి విడతలో మంజూరైన ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. మండల అధికారులు మాట్లాడుతూ కొలిమిగుండ్ల గ్రామ లేఔట్స్ లో 330 ప్లాట్స్ గాను, 91 ఇండ్లు మంజూరయ్యాయని ఇందులో బిఎల్ కింద 51, ఆర్ ఎల్ కింద 11,, ఆర్ సి 1, పూర్తి అయినవి 4 ఉన్నాయని తెలిపారు. ఇప్పటికి 17 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించలేదని వారు కూడా ప్రారంభించి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలన్నరు.సమస్యలు ఏవైనా ఉంటేఅధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సదస్సులో ఏపీవో గంగన్న, సర్పంచ్ శివ రాముడు, అసిస్టెంట్ ఇంజనీర్ వెంకట శ్రీ వాణి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సురేంద్ర, కంప్యూటర్ ఆపరేటర్ అశోక్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహేతర సంబంధం ...ఇద్దరు బలవన్మరణం

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో మంగళవారం తెల్లవారజామున ఇద్దరు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాలలోనికి వెళితే గ్రామానికి చెందిన కమలపాటి అశోక్ (25),కమలపాటి సునీత(28)లు వదినా, మరిది. వీరు కొంతకాలంగా వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో కుటుంబ సభ్యులు పలుమార్లు పంచాయతీ పెట్టి సర్ది చెప్పారు. అయినా వీరు బంధం అలాగే కొనసాగిస్తూ, మంగళవారం తెల్లవారుజామున సునీత పురుగుల మందు తాగిచనిపోగా,అశోక్ఇంట్లో ఉరేసుకుని చనిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి వెళ్లి కేసు నమోదు చేసుకొని, భౌతికకాయాల్ని శవపరీక్ష నిమిత్తంబనగానపల్లెప్రభుత్వఆసుపత్రికి తరలించారు.

వ్యాపారస్థులను ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె పట్టణంలోని నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు సీనయ్య కార్యాలయం నందు విలేకరుల సమావేశం

నిర్వహించారు. టంగుటూరి సీనయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న వ్వుడు పాదయాత్రలో వ్యాపారస్తులకు అనేక హామీలు ఇచ్చారని ప్రభుత్వం వచ్చాక మూడున్నర సంవత్సరాలు దాటిన వ్యాపారస్తులకు ఎటువంటి హామీలు నెరవేర్చకపోగా రకరకాల టాక్సుతో వ్యాపారస్తులను తీవ్ర ఇబ్బందులు పెడుతు న్నాడు. అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి వస్తున్న ప్రజాదరణ చూసి జగన్ రెడ్డి చీకటి జీవో నెంబర్ ఒకటి తీసుకువస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ పక్కిరెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ బత్తుల బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమిపూజ

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు 15వ వార్డు కప్పలకుంట నందు రూ.6 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనెజి పనులు పువ్వాడి భాస్కర్ టెంకాయ కొట్టి ప్రారంభించారు. గత ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజి లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడడం జరిగింది. ఈ సమస్యను వైస్ చైర్మన్ పువ్వాడి దివ్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనిపోవడంతో వెంటనే రూ.6 లక్షలతో సిసి డ్రైనేజి మంజూరు చేయడం జరిగింది. ఆ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, వైసీపీ పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ, మాజీ కౌన్సిలర్ తిమోతి, మున్సిపల్ ఏఈ, నాయకులు రఫీక్, కాలనీవాసులు, పాల్గొన్నారు.

ఎస్టీయూ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని వేములపాడు, సంగపట్నం, అవుకు ప్రభుత్వ పాఠశాలలోనే ఉపాధ్యాయులతో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు అజాం బేగ్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. అలాగే ఉపాధ్యాయుల నుండి సమస్యలను స్వీకరించారు. అనంతరం అజాం బేగ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సరెండర్ లీవ్‌కు దరఖాస్తు చేసి సంవత్సరము దాటిన అతి గతి లేదని సకాలంలో ఇస్తామన్నా కరువు భత్యాన్ని ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయిందని అన్నారు. 11వ వేతన సవరణకు సంబంధించి పూర్తి ఉత్తర్వులు నేటికీ రాలేదని అరియర్స్ అడిగి అడిగి నాయకులు అలసిపోయారని అన్నారు. సమావేశాలు,ర్యాలీలు నిర్వహించరాదని ఉత్తరువు నెంబర్ ఒకటి విడుదల చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమేనని అన్నారు. సిపిఎస్ రద్దు అప్పుడు ఇప్పుడు అంటూ

ప్రభుత్వం కాలయాపన చేస్తోందని అన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ ఉద్యోగులను చాలా చులకన చేస్తూ ఆత్మగౌరవానికి భంగం కలిగించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఎస్టియు జిల్లా సహాధ్యక్షుడు వై శ్రీనివాసులు, అవుకు మండల నాయకులు సంజీవరెడ్డి, షరీఫ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని ఎస్.లింగందిన్నె గ్రామంలో 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గత నెలలో శాసన సభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి లింగందిన్నె గ్రామంలో పర్యటించారు.

ఆయనకు ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చిన నేపథ్యంలో వాటిని పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయడం జరిగింది. స్థానిక సర్పంచ్ ఇరిగెల విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బిసి కాలనీ, ఓసి కాలనీ, ఎస్సీ కాలనీలలో మురికి కాలువలు, సిసి రోడ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఎస్సీ కాలనీకి సంబంధించి స్మశాన వాటిక వరకు రహదారిని ఏర్పాటుకు పనులు ప్రారంభించారు. సర్పంచ్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలనను కొనసాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి సాగనంపాలని తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు.

జూపాడుబంగ్లా మండలంలోని తర్తురు గ్రామంలో రమణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్ర మాన్ని నిర్వహించారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ పరిపాలన కొనసాగి స్తున్నారని వారు మండిపడ్డారు. గ్రామములో ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, నిత్యవసర ధరల పెంపు తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. వుల్లన్న,చిన్న స్వాములు, మృతుజావలి, మాజీ నీటి సంఘం చైర్మన్ కాగుల శంకర్ యాదవ్, రవి,కొండయ్య, ఐటిడిపి నాయకులు అహ్మద్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-మిడుతూరు : నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజవర్గంలోని

మిడుతూరు మండల పరిధిలోని అలగనూరు గ్రామంలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్థర్‌కు సమస్యలు తీర్చాలంటూ ప్రజలు మొరపెట్టుకున్నారు. దీనికి ఎమ్మెల్యే స్థానిక మండల స్థాయి అధికారులకు అప్పజెప్పి ముందుకెళ్లడంతో గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం చూద్దాం చేద్దాం అంటూ చేతులు ఎత్తేయడంతో ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మురుగు కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో సీసీ రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ కార్యదర్శి ను పిలిపించి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గ్రామంలో ని పాఠశాలలో ఉద్యోగం చేస్తూనే ఇతరుల ప్రభుత్వ భూమిని తన పేరుతో ఆన్లైన్ చేయించుకుని ఇక్కడినుండి బదిలీపై వెళ్లిపోయారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్థానిక రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిన్ను కర్నూలు జిల్లా చివరి బార్డర్ కి వేయిస్తానని హెచ్చరించారు. గ్రామస్తులు ఇళ్ల స్థలాల పట్టాల పై అధికారులు సర్వే చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి ఇవ్వాలని ఆదేశించారు .ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ తెలిపారు.ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. ప్రజల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయమని, పేద ప్రజల ఆపద్బాంధవుడు వైయస్ జగన్ అన్న అంటూ ఎమ్మెల్యే కొనియాడారు.తహశీల్దార్ సిరాజుద్దీన్, మండల అభివృద్ధి అధికారి నాగ శేషా చలంరెడ్డి,ఈఓ ఆర్‌డి ఫక్రుద్దీన్, మిడుతూరు సీతా రాముడు,రమేష్,తిమ్మాపురంనాగన్న,గఫూర్, పైపాలెం ఇనాయతుల్లా, జాన్, అలగనూరు వెంకటసుబ్బయ్య, చౌట్కూరు సాదిక్ భాషా, చెరుకుచెర్ల పానుగంటి శ్రీనివాసులు,శ్రీనివాస రెడ్డి, పీర్సాబ్ పేట చంద్రశేఖర్ రెడ్డి, జలకనూరు మహబూబ్ బాషా, మల్యాల చిన్న స్వామి, చింతలపల్లి విజయ్ ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని పెద్ద కంబలూరు గ్రామం ఎస్సీ కాలనీలో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. మంగళవారం పెద్దకంబలూరు ఎస్సీ కాలనీ వాసులు మాట్లాడుతూ నిత్యం ఈ ప్రాంతంలో పశువులు, మనుషులు,

చిన్నారులు, విద్యార్థులు వెళ్లే దారిలో రోడ్డుకు దగ్గరలో ఉన్న ట్రాన్స్ ఫారానికి ఉన్న విద్యుత్ తీగలు క్రిందికి వేలాడడంతో కాలనీవాసులు భయాందోళనకు గురి చెందుతున్నామన్నారు. నిత్యం మూగజీవాలు, గ్రామస్తులు ఈ దారిలో తిరుగుతూ ఉంటారన్నారు. ఏ క్షణంలో ప్రాణాపాయం జరుగుతుందోనని ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుంటున్నామన్నారు. సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి క్రిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను పైకి ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

స్కూళ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయండి

విశాలాంధ్ర-వెలుగోడు : పట్టణంలో ని స్కూళ్ల వద్ద ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు లేక అనేక ప్రమాదాలు జరుగు తున్నాయి.ఎక్కడెక్కడో స్పీడ్ బ్రేకర్లు వేయించిన గ్రామ పంచాయతీ అధికారులు ప్రమాదాలకు కారణమవుతున్న స్కూళ్ల వద్ద,ఆసుపత్రుల వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయించక పోవడం శోచనీయం అని ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. వెలుగోడు ప్రధాన రహదారి క్రాంతి వికలాంగుల స్కూల్ వద్ద జరిగిన ఘోరమైన రోడ్డు ప్రమాదం జరిగి విద్యార్థిని రాజేశ్వరి మృతి చెందడం గురించి అందరికీ తెలిసిందే, అలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందుకు చర్యగా, వెలుగోడు పట్టణంలోని సి. హెచ్.సి (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) దగ్గర ప్రధాన రహదారిలో క్రాంతి వికలాంగుల పునరావాస కేంద్రం ఎదురుగా, లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద కూడా స్పీడ్ బ్రేకర్ వేయించవలసింది గా అధికారులను జాతీయ బి.సి.సంక్షేమ సంఘము రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్ కోరుచున్నారు. ప్రమాదం జరిగిన చోటును ఆక్సిడెంట్ స్పాట్ గా గుర్తించి తగు జాగ్రత్తల కొరకు భద్రతా సంకేతాలు తెలిపే బోర్డ్ ను ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను కోరారు.

ఉత్తమ మార్కులు సాధించేందుకు చేయూత

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ

తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించేందుకు దోహదపడేలా.. మెటీయరిల్స్ తయారు చేయించి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు తెలియజేశారు. చాగలమర్రి మండల యూటీఎఫ్ 'అధ్యక్షులు డెన్నీ జాన్సన్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న దాదాపు500మంది 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్‌ను తయారు చేయించారు. వాటికి సంబంధించిన మెటీరియల్ను మంగళవారం ఎంపీపీ చేతుల మీదుగా ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ యూటీఎఫ్ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ ఆర్థిక కార్యదర్శి బెన్నయ్య, కార్యదర్శులు శంకర్, హేమాద్రి, విజయరాజు, గౌస్అహ్మద్, మధన్ గోపాల్ పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని మేజర్ పంచాయతీ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిండు గర్భిణీ మహిళలకు స్థానికంగా అందిస్తున్న వైద్య సేవలకు గుర్తుగా యర్రగుంట్ల దేవాదాయ ధర్మాదాయ శాఖ స్టాఫ్ చుంచు వెంకట రమణ,మరియు స్వామి వివేకానంద సేవా సమితి వారు మంగళవారం గైనకాలజిస్ట్ నిపుణురాలు అమేసా ను ఘనంగా సన్మానించారు. ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష పథకం క్రింద గర్భిణీ మహిళలకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందించడం వలన వ్యయ ప్రయాసలకు, ఓర్చి అధిక ఖర్చు వెచ్చించి పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే వైద్యసేవలు అందించడం వలన వారి సేవలను కొనియాడారు. అనంతరం గర్భిణీ మహిళకు మరియు వారి సహాయకులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహిళలు పాయించాల్సిన వైద్య ఆరోగ్య సలహాలను సూచనలను గైనకాలజిస్ట్ అమేసా వివరించారు.

పాలిసింగ్ యూనిట్‌ను ప్రారంభించిన శాప్ చైర్మన్

విశాలాంధ్ర- మిడుతూరు : మండల పరిధిలోని నాగలూటి గ్రామంలో వైస్

ఎంపీపీ నబిరసూల్‌కు చెందిన నూతన పాలిసింగ్ యూనిట్ బండల ఫ్యాక్టరీని మంగళవారం ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ ఎలక్షన్లు ఎప్పుడు వచ్చినా వైసీపీని గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని సూచించారు. జడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నాగ తులసి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న మల్లారెడ్డి, నాగలూటి గ్రామ వైసీపీ నాయకులు సర్వేశ్వర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు చంద్రమౌళి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ లోకేశ్వర్ రెడ్డి, రామనాగిరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాట ఓబులేసు, శివ నాగిరెడ్డి, పైపాలెం సర్పంచ్ మర్రి రామచంద్రుడు, ఉప సర్పంచ్ రామకృష్ణ, పాల్గొన్నారు.

జాతీయస్థాయి పతకాలు సాధించిన నంద్యాల వాసి

విశాలాంధ్ర - నంద్యాల : జాతీయ పవర్ లిఫ్టర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో

ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టర్ అసోసియేషన్ నిర్వహణలో విశాఖలో శని, ఆదివారాలలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ పోటీలలో నంద్యాలకు చెందిన చౌడేశ్వరి 43 కేజీల కేటగిరిలో పవర్ లిఫ్టింగ్ లో బంగారు పతకం, డెడ్ లిఫ్ట్ కేటగిరిలో మరొక బంగారు పతకం, బెంచ్ ప్రెస్ లో రజిత పతకం సాధించింది. నంద్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న చౌడేశ్వరి అభినందన సభ మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ సోమశేఖరప్ప అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చౌడేశ్వరి స్థానిక కాళికమ్మ దేవాలయంలో ఉన్న హనుమాన్ వ్యాయామ శాలలో చెన్నంశెట్టి పుల్లయ్య, ఆనంద్ ల శిక్షణలో పట్టుదలతో, ఏకాగ్రతతో నిరంతర సాధన చేసి జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని రెండు బంగారు పతకాలు, ఒక రజత పతకం సాధించడం నంద్యాలకు గర్వకారమన్నారు. కళాశాల స్థల దాత ఎలుకూరు సుగుణకుమార్, గోల్ల సుదర్శనశెట్టి, కళాశాల అధ్యాపకులు, కోచ్ ఆనంద్ పాల్గొన్నారు.

సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల టెక్కే మార్కెట్ యార్డ్ నందు మాజీ

మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పుట్టినరోజు, సంక్రాంతి పురస్కరించుకొని శిల్ప కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను శిల్ప మహిళా సహకార బ్యాంక్ చైర్మన్ నాగిని రవిసింగారెడ్డి ప్రారంభించారు. ఈ ముగ్గుల పోటీలలో దాదాపు 200 మంది మహిళలు పాల్గొన్నారు. నాగినిరెడ్డి మాట్లాడుతూ మాజీమంత్రి శిల్పా మోహన్ రెడ్డి పుట్టినరోజు, సంక్రాంతి పండగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పట్టణంలోని మహిళలకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశామన్నారు.పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 15,000 క్యాష్ ప్రైజ్, 2వ బహుమతి 10,000, 3వబహుమతిగా 5,000 క్యాష్ ప్రైజ్ ఇచ్చామన్నారు.పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతిని అందజే శారు. మున్సిపల్ చైర్మన్ మాబునిసా, మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళలు పాల్గొన్నారు.

వాలంటరీ రాజీనామా

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని ముత్త లూరు గ్రామ సచివాలయంలో వాలంటరీగా కొనసాగుతున్న మధు అనే వ్యక్తి తన వాలంటరీకి రాజీనామా ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన వివరాల మేరకు ముత్తలూరు గ్రామ సచివాలయ ఎనిమిదవ క్లస్టర్లో వాలంటరీగా కొనసాగుతున్న మధు తన తండ్రి గ్రామ సేవకుడిగా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో తన వాలంటరీకి రాజీనామా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

అంగన్‌వాడీల పై వేధింపులు ఆపాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : పర్యవేక్షణ పేరుతో అంగన్ వాడిలపై ప్రభుత్వం వేధింపులు ఆపాలని మండల అధ్యక్షురాలు రాజేశ్వరమ్మ అన్నారు. మంగళవారం అంగన్ వాడి సమస్యలపై ఆర్ఐ సత్తార్ కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఫుడ్ కమిషన్, ఎంపీడీవో, ఎమ్మార్వో, రాజకీయ నాయకులు ఇలా అనేకమంది విజిట్ల పేరుతో అంగన్ వాడిలను అవమానిస్తూ, వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. బాలింతలు, గర్భిణీలు, చిన్నపిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, నూనె, కందిపప్పు క్వాంటిటీ పెంచాలన్నారు. అంగన్ వాడిలలో మౌలిక వసతులు కల్పించాలని, విద్యుత్ సౌకర్యం, వైయస్సార్ సంపూర్ణ పోషణకు బిల్లులు చెల్లించాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని, ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలి. రూ. 26000 కనీస వేతనం, ముఖ్యంగా ర్యాలీలు, సభలను నిషేధిస్తూ తీసుకొచ్చిన జీవో 1 రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ, పకూర్ బి, మండలంలోని 29 అంగన్ వాడి సెంటర్ల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫీజుల పేరుతో వేధిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లా వ్యాప్తంగా ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసు కోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ఐఓ గురువయ్య శెట్టికి వినతిపత్రాన్ని మంగళ వారం అందచేశారు. ఈ సందర్భ ంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు డి.సోమన్న, ఇ.శ్రీరాములు గౌడ్ మాట్లా డుతూ జిల్లాలో అనేక జూనియర్ కళా శాలలు ఇంటర్మీడియట్ విద్యార్థులను పరీక్షల,ప్రాక్టీకల్ పరీక్షల ఫీజుల కోసం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను వెంటపడి ఫీజులకోసం వేధిస్తున్నారని,ఫీజులు కట్టకపోతే మీకు పరీక్షల ఫీజు కట్టించుకోమని,హాల్ టికెట్ కూడా ఇవ్వకుండా పరీక్షలకు అనుమతించమని కళాశాలలు విద్యార్థులను వేధిస్తున్నారని, మరి ఇప్పుడు ప్రాక్టికల్స్ పేరుతో విద్యార్థుల నుంచి భారీగా ఫీజు వసూలు చేస్తున్నారని వాటిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రాక్టికల్స్ పరీక్షలు ఏప్రిల్ నెలలో నిర్వహించాలన్న ఇంటర్ బోర్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, తీసుకోకపోతే విద్యార్థులు,వారి తల్లిదండ్రులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,ఏప్రిల్ నెలలో ఎంసెట్,నీట్,జేఈఈ మెయిన్స్ పరీక్షలు ఉంటాయని,విద్యార్థులు ఏ పరీక్షలకు సన్నద్ధమవ్వాలో అర్థం కాక ఒత్తిడికి లోనయ్యే ప్రమాదం ఉందని,కావున పరీక్షల కంటే ముందే ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించేవిధంగా ఇంటర్ బోర్డ్ చర్యలు తీసుకోవాలని ఆర్ఐఓ గారిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ విజయేంద్ర, షాభీర్ బాషా,రంగస్వామి, అల్తాఫ్,శరత్ కుమార్,థామస్, నగర అధ్యక్ష,కార్యదర్శులు వెంకటేష్, మునిస్వామి, బన్నీ పాల్గొన్నారు.

దేశంలో మహిళలకు రక్షణ కరువు

సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : దేశంలో, రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య విమర్శించారు. మంగళవారం నగరంలోని సీపీఐ కార్యాలయం నందు మంగళవారం ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎస్. గిడ్డమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ సాక్షాత్తు ప్రధానమంత్రి నివాసముండే ఢిల్లీ నగరంలోని ఈ మధ్యకాలంలో ఒక అమ్మాయిని నలుగురు అబ్బాయిలు విచక్షణ రహితంగా చంపడం ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కళ్ళప్పగించి చూస్తుండడం చాలా దుర్మార్గమన్నారు. గుజరాత్ నగర్ రాష్ట్రంలో నరేంద్ర మోడీ సీఎంగా ఉన్నప్పుడు బిల్ కీస్ భాను కుటుంబాన్ని అతి దారుణంగా చంపి బిల్ కిస్ భాను హత్యాచారం చేసి కొన ఊపిరిలో ఉన్న పట్టించుకోకుండా వెళ్లిపోయినటువంటి గుజరాత్ బీజేపీ ప్రభుత్వం గుండాలు ఈమధ్య 2022 ఆగస్టు 15కి బిల్కిస్ భాను కుటుంబాన్ని హత్య చేసి మిల్కిస్ హత్యాచారం చేసిన గుండాలను రాచ మర్యాదలతో సత్ ప్రవర్తన కలిగినటువంటి వ్యక్తులుగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వదిలిపెట్టడం ఎంతో దుర్మార్గమన్నారు. కేసులో ఉన్నటువంటి ముద్దాయిలను తక్షణమే తిరిగి జైలుకు పంపాలని రాష్ట్రంలో మహిళల కోసం కోరలు లేని దిశా చట్టాన్ని తెచ్చి ఈ చట్టం గానీ దిశా పోలీస్ స్టేషన్లు గాని మహిళల రక్షణ కోసం ఎక్కడ పని చేసినటువంటి దాఖలాలు లేవన్నారు. హోం శాఖ మంత్రిగా మహిళలు పెట్టి పెత్తనంతా సీఎం చేతిలోనే పెట్టుకొని మహిళలకు రక్షణ కల్పిం చినట్లు రాష్ట్ర ప్రభుత్వం భ్రమలు కలిగిస్తున్నదన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న టు వంటి నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతు న్నాయని సామాన్య ప్రజలు కొని తినే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో దేశంలో మహిళలు ఎదుర్కొంటు న్న సమస్యలపై ఏపీ మహిళా సమాఖ్య నాయ కత్వం స్పం దించి బాధిత మహిళల పక్షాన నిలబడి రాజీలేని పోరాటాలు చేయాలని దానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్ల వేళలా అండదండగా ఉంటుందన్నారు. సీపీఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు మహిళలపై పెరిగిపోతున్న హత్యాచారాలకు కారణమైన అశ్లీలత టీవీలు, సీరియల్, సినిమాలు కారణ మైతా ఉన్నాయని కావున అశ్లీల చిత్రాలకు వ్యతిరేకంగా అశ్లీలంగా చూపించే టీవీ,సీరియల్ వ్యతిరేకంగా ఏపీ మహిళా సమాఖ్య పోరాటం చేయాలని నగరంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఏపీ మహిళా సమాఖ్య నగర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మహిళా సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక : నగర గౌరవాధ్యక్షురాలుగా సి.ప్రమీలమ్మ, అధ్యక్షురాలుగా పి.శ్రావణి రెడ్డి, ఉపాధ్యక్షురాలుగా, నాగేశ్వరమ్మ,మహేశ్వరి, సుధాదేవి, పుష్ప, నగర ప్రధాన కార్యదర్శిగా వరలక్ష్మి,సహాయ కార్యదర్శులుగా గౌతమి, విజయ,వరలక్ష్మి శశికళ, కోశాధికారిగా జి.జయమ్మ కమిటీ మెంబర్స్ గాలి చంద్రకళ,పావని,కనకమ్మ ఉమా, అమినాబి, ఇమాంబి, సోఫియా,స్వప్న తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నగర పార్టీ సహాయ కార్యదర్శి సి. మహేష్ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వి నాగరాజు , శివప్రసాద్, మౌలాలి,భాష,రామచంద్ర, మహిళలు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ పునఃప్రారంభించాలి

విశాలాంధ్ర - హొళగుంద : ఎస్సి హాస్టల్ పునః ప్రారంభించామని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ డిమాండ్ చేశారు ఎస్సీ హాస్టల్ ప్రారం భించాలంటూ సంతకాలు సేకరించిన వినతి పత్రాన్ని మంగళవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ దినోజకుమార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ మాట్లాడుతూ ఎస్సీ హాస్టల్ లేక విద్యార్థులుతీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఎస్సీ హాస్టల్ ప్రారంభించాలని కోరారు .ఎస్సీ హాస్టల్ అందుబాటులో లేక విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లలేక చదువు లకు స్వస్తి పలుకుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జవహర్ నవోదయ విద్యాలయ, బనవాసిలో 6వ తరగతి ప్రవేశానికి ఆన్లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.నవోదయ విద్యాలయాల్లో 2023-24 విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తూ కేంద్ర ప్రభుత్వ నవోదయ విద్యాలయ సమితి నోటిఫికేషన్ విడుదల చేసిందని కలెక్టర్ తెలిపారు.ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తుల ప్రక్రియ 02.01.2023 నుండి ప్రారంభమైందన్నారు.. తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపాలని నమోదు చేసుకోవాలని కోరారు. విద్యార్థులు 3వ, 4వ తరగతి ఉత్తీర్ణత పొంది, ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 5వతరగతి చదువుతూ ఉండాల న్నారు.

ముందస్తు సంక్రాంతి సంబంరాలు

విశాలాంధ్ర - దేవనకొండ : విబిఆర్ పాఠశాలలో సంక్రాంతి సంబంరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు గాలిపటాల పోటీలు,ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది .పాఠశాల ఉపాధ్యాబృందానికి సంక్రాంతి పండుగ సందర్భంగా నిత్యవసర సరకులను పంపిణీ చేశారు. కరస్పాండెంట్ సుభాన్, ఉపాధ్యాయులుమనోహర్,హరీష్ విజయరాజు,వినయ్ కుమార్, మౌనిక,అనసూయ, రంగవేణి,గాయత్రి,గౌసియా తదితరులు ఉన్నారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయం

విశాలాంధ్ర - వెల్దుర్తి : ప్రజలను కష్టాలు పాలు చేస్తూ వృద్ధాప్య పింఛన్లు తొలగిస్తూ ధరలు పెంచుతూ దౌర్జన్యాలు చేస్తూ రాష్ట్రమును ముప్పు తిప్పలు పెడుతున్న వైయస్సార్ పార్టీకి ఓటమి తప్పదని ఎన్నికల్లో టిడిపి గెలుస్తుందని మండల టిడిపి తెలుగుదేశం అధ్యక్షులు బలరాం గౌడ్ అన్నారు మంగళవారం వెల్దుర్తిలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రజల్లో వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం వస్తుందని చంద్రబాబు ముఖ్యమంత్రి అయి ప్రజల కష్టాలను అధిగ ధరలను తగ్గిస్తారని అన్నారు.చిన్న గోపాల్ గౌడ్ సుధాకర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి అజయ్ రామచంద్రుడు వీరభద్రుడు మెకానిక్ నారాయణ బజారు దేవదానం అనుకలి కిట్టు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ల కోసం స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-కర్నూలు లీగల్ : సీనియర్ సిటిజన్ల కోసం స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ ను న్యాయ సేవ సదనము, కర్నూలు నందు నిర్వహించారు న్యాయ సేవా ధికార సంస్థ కార్యదర్శి వెంకట నాగ శ్రీనివాసరావు, వీరికి కావలసిన న్యాయ సహాయం సంబంధిత ట్రిబునల్ మరియు అప్పేలేటు ట్రిబునల్ నందు పొందవచ్చును. వయో వృద్దులకు ప్రభుత్వం తరుపున నెలకు పెన్షన్ రూ.2,750/- ఇవ్వబడుతుంది. బి.మురళి మనోహర, న్యాయవాది అన్నారు.

జోరుగా వరి నాట్లు

విశాలాంధ్ర - హొళగుంద : ఎల్ఎల్ సి కాలువ కింద పండించే ఆయిల్ కొట్టు పొలాల్లో వరి నాట్లు పనులు జోరుగా సాగు తున్నాయి. వరి నాట్ల కోసం రైతులు పొలాలను చదును చేసి పెడలింగ్, లెవె లింగ్ పనులను చేసి రైతులు వ్యవసాయ కూలీల ద్వారా వరి నాట్లను వేస్తున్నారు. సిద్దాపురం రైతు మాట్లాడుతూ సెంటు వరి నాటును 1500 రూపాయలకు కొనుగోలు చేశామని ఎకరా వరి నాట్లు వేయడానికి వ్యవ సాయ కూలీలు 4000రూపాయలు తీసుకుంటున్నారని అన్నారు.తుంగభద్ర డ్యామ్ లో నీరు పుష్కలంగా ఉండడంతో రబి సీజన్లో రైతులు వరి నాట్ల కోసం బిజీగా కనిపించారు చెరువులు బోరుబావుల ద్వారా రైతులు వరి నాట్లు పండించడానికి సిద్ధంగా ఉన్నారు. వరి నాట్ల పనులు ఊపందు కోవడం వల్ల వ్యవసాయ కూలీలకు భలే గిరాకీ పెరిగింది ఎరువులు మందులు అంగళ్ళ వద్ద రైతుల తాకిడి ఎక్కువ కనిపించింది.

వలసలను నివారించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : గ్రామీణ ప్రాంతాలలో వలసలను నివారించి, ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నబి రసూల్ డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏపీడి వెంకటలక్ష్మికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి పనులు లేక సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని, తక్షణమే వలసలు నివారించి, ఉపాధి హామీ పనులను చేపట్టాలన్నారు.జాబ్ కార్డు ఉన్నవాళ్లకు పని దినాలు అయిపో యాయని చెప్పడం సరైంది కాదని,200 రోజులు పని దినాలను పెంచాలని, రోజుకి 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో అన్ని రకాల వసతులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పత్తికొండ, తుగ్గలి మండల కార్యదర్శులు డి.రాజా సాహెబ్, సుల్తాన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు కారన్న, పెద్ద ఈరన్న, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య, నాయకులు వెంకటరామిరెడ్డి ,మాదన్న, గిడ్డయ్యగౌడ్, పాల్గొన్నారు.

ఆకస్మికంగా సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర - పత్తికొండ : మండలంలోని హెసూర్ గ్రామ సచివాలయంను ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాల యంలోని రికార్డులను పరిశీలి ంచి, సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అంది ంచాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించి, విద్యార్థుల కు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం వడ్డించాలని సూచించారు. అనంతరం భద్రకాళి వీరభద్ర స్వామి జాతర సందర్భంగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ నాగప్ప, ఎంపీపీ నారాయణదాసు, వైఎస్ఆర్సిపి నాయకులు మోహన్ కృష్ణ, బనగాని శ్రీనివాసులు, నెట్టేకల్, తదితరులు పాల్గొన్నారు.

తిరోగమనంలో రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - కౌతాళం : వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి తిరువగమనంలో ఉందని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు గోతుల దొడ్డి ఉల్లిగయ్య, పల్లెపాడు రామిరెడ్డి అన్నారు." ఇదేం కర్మ- రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కౌతాళంలో మంగళవారం ఉదయం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఉల్లిగయ్య, రామిరెడ్డి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పనితీరుపై ప్రజలతో చర్చించారు. సంక్షేమం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం అభివృద్ధిలో మాత్రం"ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా" ఉందన్నారు. ఎక్కడికి వెళ్లినా అధ్వానమైన రోడ్లు సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాయనీ విమర్శించారు. నాడు నేడు కార్యక్రమంతో పాఠశాలలకు లక్షల రూపాయలు ఖర్చు చేసిన పాఠాలు చెప్పే ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థుల జీవితాలు అందాకారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని త్వరలోనే జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు సురేష్, హల్వి సిద్ధప్ప, రామలింగ, చిన్న, కురబ వీరేష్, నరసింహమూర్తి, గుండప్ప, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

జీవో నెంబర్ 1ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-కోడుమూరు : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ -1 జీవోను సీఎం జగన్మోహన్ రెడ్డి వెంటనే రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి రాజు సిపిఎం డివిజన్ కార్యదర్శి గఫూర్ లు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం వామపక్షాల ఆధ్వర్యంలో కోట్ల సర్కిల్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ -1 తక్షణమే రద్దు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు నాయకులు ఈరన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడిగా ఉన్నప్పుడు కూడా ఎంతమంది ముఖ్యమంత్రులు ఆంధ్రప్రదేశ్ పరిపాలించారు,కానీ ఇలా రాత్రి రాత్రి జీవోలను విడుదల చేయలేదని,రాత్రి పూట జీవోలను విడుదల చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవ చేశారు.సభలు బహిరంగసభలలో అపశృతి జరిగిందని సభలు నిర్వహించరాదని నిర్ణయం తీసుకోవడం చాలా తప్పని చెప్పారు.ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితమని అంటారని, అయితే ఆర్టిసి బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే ఆర్టీసీ బస్సు ఎక్కొద్దని జగన్ మోహన్ రెడ్డి జీవో విడుదల చేస్తారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు బజారి,సుంకన్న,జీపు అసోసియేషన్ సంఘం నాయకులు రాముడు తదితరులు పాల్గొన్నారు

అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంలోని బళ్లారి చౌరస్తా అలీషా మసీద్ స్థలం సర్వేనెంబర్ 311 నందు నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నిలిపివేయాలని ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మంగళవారం ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇన్సాఫ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రసూల్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో బోర్డు మైనార్టీల స్థలాలను అక్రమంగా ఆక్రమిస్తూ పెద్దపెద్ద భవనాలు నిర్మిస్తున్నారని అక్రమార్కుల చేతి నుండి వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. బళ్లారి చౌరస్తాలోని అలీషా మసీదు స్థలం సర్వేనెంబర్ 311 స్థలాన్ని కోట్ల తరుణ్ రెడ్డి,కోట్ల శివారెడ్డి, వారి కుటుంబ సభ్యులు ఆక్రమించి పెద్దపెద్ద భవంతులు నిర్మిస్తున్నారని వీరిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇన్సఫ్ కమిటీ నాయకులు పక్రుద్దీన్ ఎస్ అన్వర్ భాష ఎస్ మున్నా షేక్షా మహమ్మద్ చోటు సోను నజీరు అహ్మద్ జి మహేంద్ర మరియు హ్యూమన్ రైట్స్ రాయలసీమ అధ్యక్షుడు సత్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి విరివిగా విరాళాలు

విశాలాంధ్ర-వెల్దుర్తి : సమీపంలోని జర్నలిస్టు కాలనీలో వెలిసిన లక్ష్మీ వెంకటేశ్వర సద్గురు సాయినాథ అయ్యప్ప స్వామి దేవాలయంలో చేపట్టిన నిత్యాన్నదానంకు విరివిగా విరాళాలు అందుతున్నాయి. మంగళవారం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన అనిల్ అయ్యప్ప మాల ఇరుముడి కట్టుకొని అనంతరం అన్నదానానికి రెండు ప్యాకెట్ల బియ్యంను అందించాడు. అలాగే అదే గ్రామానికి చెందిన కృష్ణమోహన్ అన్నదానానికి సహాయంగా రూ. 2000 రూపాయలను విరాళంగా ఇచ్చాడు. వీటిని ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గోపీనాథ్ నాయుడు, సభ్యుడు మధులకు అందించారు.

కొండారెడ్డి బురుజుకు న్యూ లుక్' తెస్తాం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : చారిత్రాత్మక కట్టడమైన కొండారెడ్డి బురుజుకు న్యూ లుక్ తెస్తామని నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. మంగళవారం కొండారెడ్డి బురుజు వెనుక భాగంలో నగర పాలక సంస్థ రూ.2 కోట్లతో చేపడుతున్న సుందరీకరణ పనులను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాయలసీమ ముఖద్వారమైన 'కర్నూలు' అనగానే రాష్ట్రంలో అందరికీ గుర్తుకు వచ్చేది కొండారెడ్డి బురుజేనని, అందుకే అక్కడ అహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేందుకు శ్రీకారం చుట్టామన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-కౌతాళం రూరల్ : రాష్ట్రంలో పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు మంజూరు చేస్తున్నామని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు.' 'గడప గడపకు ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కోదూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై గ్రామ ప్రజలతో చర్చించారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. వేసవి రాకమునుపే మంచినీటి సమస్యను పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామానికి ఓవర్ హెడ్ ట్యాంకు మరియు పైపులైను నిర్మాణం కొరకు43 లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించి మంచి నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాల ద్వారా లబ్ధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, మండల అధ్యక్షులు అమరేష్, నాయకులు ప్రహ్లాద చారి, కౌతలం గ్రామ సర్పంచ్ పాల్ దినకర్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కేశవరెడ్డిలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - కర్నూలు : నగరంలోని అన్ని కేశవరెడ్డి పాఠశాలల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తుగా మంగళవారం సంక్రాంతి వేడుకలు ఘనం గా జరిగాయి. ఇందులో భాగంగానే పల్లె వాతా వరణం ఉట్టిపడేలా తయారు చేసిన గుడిసెలు, ఎద్దుల బండ్లు, ఎద్దులు, పొలాలు, అలాగే విద్యార్థిని, విద్యార్థులచే గొబ్బెమ్మలతో కూడిన రంగవల్లుల కార్యక్రమం, గాలిపటం ఎగురవేయించడం, బొమ్మల కొలువులు, చిన్నారులకు భోగి పళ్ళు వేయించడం, హరిదాసు, పగటి వేషధారులతో కూడిన వేషధారణలు, భోగి మంటలు వెలిగించడం, వాటి చుట్టూ విద్యార్థుల నృత్యాలు చూపరులకు కనుల విందును చేశాయనడంలో అతిశయోక్తి లేదు. కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు

యన్. కేశవరెడ్డి మాట్లాడుతూ మన రెండు రాష్ట్రాలకు తెలుగుదనం ఉట్టిపడేలా, మన సంస్కృతిని తెలిపే అతి ముఖ్యమైన పండుగ "సంక్రాంతి" పండుగన్నారు. సూర్యుడు "మకర రాశి"లో ప్రవేశించడంతో ఈ సంక్రాంతి, "భోగి ,మకర సంక్రాంతి, కనుమ" అని మూడు రోజులు పండుగ జరుపుకుంటారని దీనినే ఉత్త రాయన పుణ్యకాలం అంటారన్నారు. ఈ కాలం శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన కాలమన్నారు.మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను తెలిపే పండుగల యొక్క గొప్పతనాన్ని తెలుపుతూ, అందులో విద్యార్థులను భాగస్వామ్యం చేయడంలో తమ పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, అందరి జీవితాలలో కీడు తొలగిపోయి, శుభాలు చేకూరాలని కోరారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణా బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : కృష్ణాబోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీ. రామచంద్రయ్యలు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. కృష్ణానది రాయలసీమ గేట్ వే లాంటిది. ఈ నది ద్వారా కేసీ కెనాల్,ఎస్సార్ బీసీ, హంద్రీనీవా,తెలుగు గంగ, వెలుగోడు,అలగనూరు, అవుకు తదితర ప్రాజెక్టులు ఉన్నాయని, సీమకు దాదాపు పది లక్షల ఎకరాలకు సాగునీరు,100 గ్రామా లకు త్రాగునీరు అందించవచ్చని, వెనుకబడిన,నిత్యం కరువుకు గురి అవుతున్న అయిన ప్రాంతాలకు కృష్ణానది జీవనాధారమన్నారు. విశాఖకు కృష్ణా జలాలు పోవని అటువంటి చోట కృష్ణానది యాజమాన్యం బోర్డు కార్యాలయాన్ని పెట్టమని సూచించడం అజ్ఞానమన్నారు. ముఖమంత్రి అనాలోచిత చర్య వలన రాయలసీమ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. రాయలసీమకు తాను ఎంతో చేస్తున్నానని చెపుతున్నా ముఖ్యమంత్రి కృష్ణ బోర్డ్ విశాఖలో ఎలా ఎర్పాటు చేస్తారని వారు ప్రశ్నించారు. కృష్ణ బోర్డ్ కర్నూలులో ఏర్పాటు చేయాలని లేని పక్షంలో విజయవాడలో ఉంచాలని డిమాండ్ చేశారు.రాయలసీమ ప్రాంత వాసిగా ఉండి మరియు సీమకు ఉపయోగపడే ఈ కారా ్యలయాన్ని విశాఖకు తరలించాలనే ఆలోచనను ముఖ్యమంత్రి విరమించు కోవాలన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పత్తికొండ : ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో సిపిఐ సీనియర్ నాయకులు పి.భీమ లింగప్ప, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.కారన్న చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 56 కార్పొ రేషన్లకు నిధులు కేటాయించి చేతివృత్తిదారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పత్తికొండ, తుగ్గలి మండల కార్యదర్శులు డి.రాజా సాహెబ్, సుల్తాన్, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు కృష్ణయ్య, పెద్ద ఈరన్న, వెంకటరామిరెడ్డి, నరసింహులు, గిడ్డయ్య, మాదన్న, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ భూ హక్కు పత్రాలను రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : పెద్ద కడుబూరు మండలంలో కళ్ళకుంట గ్రామంలో ప్రభుత్వ భూములను భూస్వాములు అక్రమంగా భూ హక్కు పత్రాలను ప్రభుత్వం తక్షణమే స్పందించి రద్దు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద కడబూరు మండల కార్యదర్శి వీరేష్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్ యాదవ్,సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్ మాట్లాడుతూ కళ్లకుంట గ్రామంలో ప్రభుత్వ భూ సర్వే నెంబర్లు 174/1,173/3, 177/1,177/3 ,177/3,177/3ఎ సదరు భూములు అదే గ్రామానికి చెందిన మూత బారిన రైతు కురువ లక్ష్మన్న మరియు ఇతని కుటుంబ సభ్యులు రిటైర్డ్ రెవెన్యూ అధికారి ద్వారా ప్రభుత్వ భూమిని అక్రమంగా పొందడం జరిగిందని తెలియజేశారు. వినతి పత్రం సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతిపత్రం అంద జేశారు. సిపిఐ సభ్యులు రాజు ఏఐకేఎస్ తాలుక కార్యదర్శి అంజనేయ, ఏఐటీయూసీ నాయకులురాజు, అంజన్నయ్య, తిక్కన్న,సర్దార్‌పటేల్,గోపాల్,నర్సింహులు,సీనియర్‌నాయకులు ఇస్మాయిల్,రామాంజ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం

విశాలాంధ్ర-మద్దికెర : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పత్తికొండ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని అర్హతలు ఉండి సంక్షేమ పథకాలు అందనివారికి ఖచ్చితంగా సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.